ప్రజాశక్తి

ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ కోటేశ్వరరావు - ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జెసి ఎస్.రామసుందర్ రెడ్డితో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నోడల్ అధికారులు ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లపై కలెక్టర్‌కు నివేదించారు. బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి స్పెషల్ బ్రాంచి డీఎస్పీ వెంకటాద్రి వివరించారు. బందోబస్తు ఏర్పాట్లు మొత్తం పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ క్యూ లైన్‌ను పర్యవేక్షించడానికి 1+1 సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. లొకేషన్ వారీగా 1+3 సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా ఓటర్లను ఇబ్బంది పెట్టకుండా పోలింగ్ ప్రాంగణంలో ఎస్ఐ స్థాయిలో మొబైల్ పార్టీని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్రం లోపలికి వెళ్లే మహిళలను తనిఖీ చేయడానికి సెక్రటరీయట్‌లోని మహిళా పోలీసులను వినియోగించుకోవాలని స్పెషల్ బ్రాంచి డీఎస్పీ వెంకటాద్రిని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు అర్బన్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ వివరించారు. నగరంలో పట్టభద్రులకు సంబంధించి 39, ఉపాధ్యాయులకు సంబంధించి 9 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థలకు సంబంధించి 1 పోలింగ్ కేంద్రం ఉన్నాయని తెలిపారు. కండిషన్‌లో లేని ర్యాంపులకు మరమ్మతులు చేపట్టడం, లేనిచోట్ల కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జంబో బ్యాలెట్ బాక్సులు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో పెద్ద టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. షామియానా, తాగునీరు, ఫ్యాన్స్, లైట్స్, టాయిలెట్స్ మరమ్మతులను 10న సాయంత్రంలోపు పూర్తి చేస్తామని వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్స్ శుభ్రంగా ఉండాలని, పోలింగ్ ప్రాంగణంలో శానిటేషన్ చేయించాలని తెలిపారు. సింగిల్ ఎంట్రీ ఉన్న చోట్ల జాగ్రత్తగా ఉండాలని, కచ్చితంగా ఎంట్రీ, ఎగ్జిట్ మధ్యలో రోప్ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మోడల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మెటీరియల్, బ్యాలెట్ పేపర్ కౌంటర్ పార్ట్ చింపడంపై చూపించాలని సూచించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటర్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ కలపరాదని, టెంట్స్ సెపరేట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఈ నెల 10న ఉదయం 11న సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌ను సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ చేసే సమయంలో ప్రొటోకాల్ పాటించాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ చేసేందుకు అవసరమైనన్నీ వాహనాలను సిద్ధం చేయాలని డిటిసి శ్రీధర్‌ను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ లైవ్‌ను పరిశీలించేందుకు పోలింగ్ రోజు 2 గంటలకు ఒకసారి పోల్ శాతాన్ని సంబంధిత ఆర్‌డిఒల నుంచి తెప్పించేందుకు డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమను కోరారు. డిఆర్ఒ నాగేశ్వర రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

నులిపురుగుల నివారణ మందులు అందజేయండి

చిన్నారులకు వంద శాతం నులిపురుగుల నివారణకు అవసరమైన మందులు అందించి వారిని పూర్తి స్థాయి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా వైద్య, అనుబంధ శాఖల అధికారులను కలెక్టర్ కోటేశ్వరరావు ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు గాను జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ... జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటి విడతగా మార్చి 14న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. 1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాలు ఉన్న చిన్నారులకు భోజనం తర్వాత అల్బెండజోల్ సగం మాత్ర, 3 నుంచి 19 సంవత్సరాల ఉన్న విద్యార్థులకు ఒక అల్బెండజోల్ మాత్ర భోజనం అనంతరం అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి గోరుముద్ద అందించినట్లు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలని డిఇఒను ఆదేశించారు. జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అందజేయాలని ఆర్ఐఒకు సూచించారు. ఒకవేళ 14న పొరపాటున సదరు మాత్రలు తీసుకోని వారికి మళ్లీ 18న ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అందజేయాలన్నారు. డిఎంహెచ్ఒ రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, డిఇఒ రంగారెడ్డి, ఇన్‌ఛార్జీ ఐసిడిఎస్ పీడీ ఉమామహేశ్వరి, ఎపి రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఓటు, పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని, ఈ మేరకు టిడిపి అధిష్టానం నిర్ణయం చేసిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటిసారి ఐదు కోట్ల మంది ప్రజలు వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా సైకో ముఖ్యమంత్రి జగన్ మీద తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని విర్రవీగి మాట్లాడారని, పార్టీ మారని నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఒత్తిడి చేశారని చెప్పారు. ఏ ఒక్కరూ ఒత్తిడికి లొంగకుండా టిడిపిని కాపాడుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చినా 160 స్థానాలతో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారన్నారు. ప్రజలపై విపరీతమైన భారాలు మోపారని, ప్రజలను మోసం చేయాలని విశాఖలో బోగస్ సమ్మిట్ పెట్టారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిస్తే ప్రభుత్వానికి చెంప పెట్టు అవుతుందని చెప్పారు. డబ్బులకు ఆశపడి జగన్ పార్టీకి ఓటేస్తే మళ్లీ నాశనాన్ని కోరుకున్నట్లేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చాలా అడ్డదారులు తొక్కుతున్నారని, దొంగ ఓట్లు చేర్చారని, దొంగ ఓట్లు వేసిన వారిని జైలుకు పంపుతామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే 2024 ఎన్నికల్లో సునాయాసంగా గెలుస్తామన్నారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సోమిసెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్సీలు బిటి.నాయుడు, కెఇ.ప్రభాకర్, ఫరూక్, బీటెక్ రవి పాల్గొన్నారు.

రాతనను సందర్శించిన జియాలజిస్ట్

ప్రజాశక్తి - తుగ్గలి

మండలంలోని రాతన గ్రామంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడడం, సిసి రోడ్లు చీలిపోవడంతో జిల్లా జియాలజిస్టు వేదానంద రెడ్డి, జిల్లా హౌసింగ్ అధికారి వెంకటనారాయణ గురువారం గ్రామాన్ని పరిశీలించారు. గత మూడు రోజుల క్రితం రాతన గ్రామంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడడం, సిమెంట్ రోడ్లు చీలిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. భూకంపం వచ్చిందా.., లేదా లోపల ఉన్న పైపు లీకేజీ ఏర్పడి పగుళ్లు ఏర్పడ్డాయా అనే సందేహం ఏర్పడడంతో జిల్లా అధికారులు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుతం సిమెంట్ రోడ్లను, ఇల్లు పగిలిన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. వైసిపి నాయకులు మోహన్, హౌసింగ్ ఎఇ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పగుళ్లు ఇచ్చిన ఇళ్లను పరిశీలిస్తున్న వేదానంద రెడ్డి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి - విలేకరులు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. గురువారం ఆయా ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

కర్నూలు (కార్పొరేషన్) నగరంలో 45 డివిజన్ లేబర్ కాలనీలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.గురు శేఖర్, కెవిపిఎస్ న్యూ సిటీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షులు రోశయ్య, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.హుస్సేన్ బాషలు ప్రచారం నిర్వహించారు. అలాగే నగరంలోని రైతు బజారులో పంచుతూ పట్టణ పౌర సంక్షేమ సంఘం బాధ్యుడు ఎం.నాగరాజు ప్రచారం నిర్వహించారు. అలాగే నగరంలోని వివిధ సచివాలయాలు, డిఇఒ కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు బి.గిడ్డయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం డబ్బు, అధికార బలం, దౌర్జన్యంతో గెలిపే ధ్యేయంగా ముందుకెళ్తోందని తెలిపారు. ఇలాంటి వాటిని ఎండగట్టేందుకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచించి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఎఐఎస్ఎఫ్ నగర నాయకులు శ్రీనివాసులు, బన్నీ, విజయ్ పాల్గొన్నారు. **కర్నూలు (కలెక్టరేట్)** కలెక్టరేట్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి విజయ్, నగర నాయకులు ఎం.రాజశేఖర్, ఆర్.కృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రతినెలా 1న చెల్లించాల్సిన జీతాలు నెల పూర్తవుతున్నా చెల్లించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు దాచుకున్న పిఎఫ్ సొమ్మును కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగ, విరమణ పొందిన వారికి ఇప్పటివరకు వారికి చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించలేదన్నారు. ముఖ ఆధారిత హాజరు పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సిఐటియు నాయకులు మహమూద్, కుమార్, చంద్ర పాల్గొన్నారు. **కర్నూలు (హాస్పిటల్) :** ఓర్వకల్లులో ఎఐఎస్ఎఫ్, ప్రజాసంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్.రసూల్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలపై శాసనసభ, శాసనమండలిలో గళమెత్తే నాయకులు కరువయ్యారని తెలిపారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డికి, పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాది దస్తగిరి, ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, మద్దిలేటి, అంజి, నరేష్ పాల్గొన్నారు.

కర్నూలు నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కలెక్టరేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నేడు మైపర్ ఫార్మసీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని ఏ.క్యాంప్‌లో ఉన్న మైపర్ ఫార్మసీ కళాశాలలో నేడు శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో వీర్కో బయోటెక్ కంపెనీ వారు వివిధ ఉద్యోగాలకు ఎంపికలు చేస్తారని తెలిపారు. ఎమ్మెస్సీ, బీఎస్సీ, బీఫార్మసీ, బయోటెక్, డిప్లొమా పూర్తి అయి 2020-2022 మధ్య పూర్తి చేసిన వారు అర్హులని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలం కర్లకుంట గ్రామ ప్రాథమిక పాఠశాలలో చేస్తూ పదోన్నతి సర్దుబాటులో పాఠశాల సహాయకులు(ఆంగ్లం) బోధించేందుకు బేతంచెర్ల మండలం కొత్తపల్లి హైస్కూల్‌లో పనిచేస్తున్న కృష్ణమాచార్యులు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. డోన్‌లోని ఆయన స్వగృహంలో చాతీ నొప్పి రాగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సనిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించారు. విషయం తెలిసిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు రవి కుమార్, శేషారెడ్డి, గౌరవాధ్యక్షులు రామకృష్ణ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టిఎల్ నారాయణ రెడ్డి, దుర్గాప్రసాద్‌లు సంతాపం తెలియజేశారు.

మండలి ఎన్నికలంటే రాజకీయం కాదు : సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు

శాసనమండలి అంటే మేధావులు ఉండే సభ అని, అలాంటి సభను సైతం నేటి పాలక పక్షాలు క్షుద్ర రాజకీయ వేదికలుగా మారుస్తున్నాయని సిఐటియు కార్యదర్శి జె.మోహన్, ఎఐటియుసి నాయకులు శ్రీనివాసులు పేర్కొన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం గూడూరులో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 198 ప్రజా సంఘాలు, కాంగ్రెస్, జనసేన పార్టీలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని, మన బతుకుల కోసం మాట్లాడే, పోట్లాడే వ్యక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ఒలంపిక్ స్థాయికి మహిళలు ఎదగాలి

- ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి - కర్నూల్ స్పోర్ట్స్

క్రీడల్లో మహిళలు ఒలంపిక్ స్థాయికి ఎదగాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు వైద్యులు బి.శంకర్ శర్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా సంబరాలు జరిగాయి. ముఖ్య అతిథిగా డాక్టర్ బి.శంకర్ శర్మ పాల్గొని మాట్లాడారు. క్రీడా రంగంలో మహిళలు రాణించి ఒలంపిక్స్‌లో పతకాలు తీసుకురావాలని ఆకాక్షించారు, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడల సాధన అవసరమన్నారు. ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగాలు ఉద్యోగాలు సంపాదించిన మహిళలను శాలువా, జ్ఞాపిక, బొకేలతో సన్మానించి అభినందించారు. పరుగులో పందెంలో విజయం సాధించిన వారికి జ్ఞాపికలతో పాటు పతకాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి సురేంద్ర, (టౌన్ రగ్బీ), నాగేశ్వరబాబు (నెట్ బాల్), డి.సుధీర్ (హాకీ), నాగరత్నమయ్య (ఆర్చరీ), రగ్బీ రామాంజనేయులు, ఎంఎండి భాష (రైఫిల్ షూటింగ్), కరాటే ప్రతాప్, చిన్న సుంకన్న (టౌన్ హ్యాండ్ బాల్), ప్రసాద్ (టేబుల్ టెన్నిస్), నబిసాబ్ (స్వెయ్), డాక్టర్ చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్లు మల్లేష్, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సంబరాల కార్యక్రమానికి హాజరైన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ

మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

కిడ్నీ వ్యాధులను అశ్రద్ధ చేయరాదు

- నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జయ కృష్ణమూర్తి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

ప్రతి ఒక్కరూ కిడ్నీ వ్యాధులను అశ్రద్ధ చేయరాదని, వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జయ కృష్ణ మూర్తి తెలిపారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని మెడికవర్ హాస్పటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. మనిషి శరీరంలో కిడ్నీలు ముఖ్యమైనవి అన్నారు. ఈ సంవత్సరం వరల్డ్ కిడ్నీ డే 2023 థీమ్ అందరికీ కిడ్నీ ఆరోగ్యం-అనుకోని వారి కోసం సిద్ధం చేయడం, హాని కలిగించే వారికి మద్దతు ఇవ్వడం!" అని తెలిపారు. ఇది మూత్రపిండాల వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, సమర్థవంతమైన నిర్వహణ, సంరక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. లక్షలాది మంది ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని, ఇది తీవ్రమైన ప్రజారోగ్య సమస్య అన్నారు. అధ్యయనాల ప్రకారం ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని చెప్పారు. మూత్రపిండాల వ్యాధికి ప్రధాన ప్రమాద కారకాల ఉన్నాయని, అధిక రక్త పోటు, డయాబెటిస్, స్థూలకాయం, మూత్రపిండాల వ్యాధి కుటుంబ చరిత్ర, కిడ్నీ వ్యాధి కూడా కారణం కావచ్చన్నారు. స్వయం ప్రతిరక్షక వ్యాధులు, అంటు వ్యాధులు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ఆరోగ్యకరమైన జత మూత్రపిండాలు అంటే ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన జీవితం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, సెంటర్ హెడ్ నీలా రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు నగరంలోని ముఖ్య ఇంజనీర్, జలవనరుల శాఖ కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీఫ్ ఇంజినీర్ కబీర్ భాష, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులను శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కమలాకర్, ఉద్యోగులు, కార్యాలయ స్టెనో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది ప్రీ ఫైనల్ పరీక్షలు

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోని ఉన్నత పాఠశాలలలో గురువారం పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎంఈఓ జ్యోతి పర్యవేక్షణ చేపట్టి సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో 9 ఉన్నత పాఠశాలలు, 808 మంది పదవతరగతి విద్యార్థులున్నారని తెలిపారు. పది ఫలితాల్లో ప్రతిభ చాటాలని విద్యార్థులకు సూచించారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రైతు బజార్‌లో రద్దీ తగ్గించేందుకు నాలుగు సంవత్సరాల క్రితం కేటాయించిన 10 క్వార్టర్స్ స్థలంలో రైతు బజార్ నిర్మించాలని నేడు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జరుగు ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.పుల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.

15న కౌలు రైతుల జిల్లా సదస్సు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

అస్పరిలో ఈ నెల 15న కర్నూలు జిల్లాలోని కౌలు రైతుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎపి రైతు సంఘ: జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యదర్శులు కె.జగన్నాథం, కె.లక్ష్మిరెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, కౌలు రైతు సంఘాల రాష్ట్ర కన్వీనర్ జమలయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతారని తెలిపారు. కౌలు రైతులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఎపి జెఎసి అమరావతి ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టరేట్‌లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఎపి జెఎసి అమరావతి జిల్లా నాయకులు నాగరాజు, గిడ్డయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. 11వ పిఆర్సి కమిషన్ ప్రకారం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పిఎఫ్ బకాయిలు కూడా విడుదల చేయకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ పోరాటాన్ని నీరుగారిచేందుకు సన్నద్ధమయిందన్నారు. మంత్రుల కమిటీల పేరుతో హడావుడి ప్రకటనలు చేస్తున్నారు కానీ వాస్తవానికి ఆర్థిక బకాయిలు చెల్లింపునకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదన్నారు. ఈ పోరాటం ఇంతటితో సాగదని భవిష్యత్తులో తీవ్రస్థాయిలో చేపడతామని పేర్కొన్నారు. కలెక్టరేట్లో నల్ల బ్యాడ్జీలు ధరించి అనంతరం కొంతసేపు నిరసన తెలియజేశారు.

కలెక్టరేట్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కష్టపడితే పార్టీలో గుర్తింపు : మేయర్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

అంకితభావంతో కష్టపడి పనిచేసే వారికి వైసిపిలోనే గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. వైసిపి మహిళా విభాగం కర్నూలు, నంద్యాల జిల్లాల జోనల్ ఇంచార్జ్‌గా నియమితులైన గాజుల శ్వేత రెడ్డి, భర్త కవినాథ్‌లు గురువారం బివై. రామయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్వేత రెడ్డికి బివై రామయ్య శుభాకాంక్షలు తెలిపారు. తన ఎంపికకు సహకరించినందుకు బివై. రామయ్యకు శ్వేత రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

బివై రామయ్యను కలిసిన శ్వేత రెడ్డి, భర్త కవినాథ్

స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆదోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పటిష్టమైన భద్రత, బారికేడ్లు, విద్యుత్, ఫర్నీచర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదోని డివిజన్ వారీగా పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 19, ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు 9, స్థానిక ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం 1 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ వారీగా పట్టభద్రుల ఓటర్లు 17,341, ఉపాధ్యాయ ఓటర్లు 1,261, స్థానిక సంస్థల సభ్యుల ఎమ్మెల్సీ ఓటర్లు 259 మంది ఉన్నారని తెలిపారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి

- జిసిడిఒ సునీత

ప్రజాశక్తి - నందవరం

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న జిసిడిఒ సునీత

కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులతో ఉపాధ్యాయులు విద్యా బోధన చేపట్టాలని జిసిడిఒ సునీత తెలిపారు. గురువారం నందవరం కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు భోజనానికి సమకూర్చిన కూరగాయలను, సరుకులను, నూనె, రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ మెనూను పాటించాలన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన భోజన వసతి, విద్యా, మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాలలోని రికార్డులు, వంటగది, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల హాస్టళ్లలో పనితీరుపై కలెక్టర్ ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటారన్నారు. గతేడాది మాదిరిగా కాకుండా పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు మంచి విద్యాబోధన అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రిన్సిపల్ అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజ ఉన్నారు.

ఉపాధి పనులను పరిశీంచిన సర్పంచి

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని ఎమ్‌డి.హళ్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచి సుధాకర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరూ వలస వెళ్లకుండా గ్రామస్తులందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. గ్రామంలో పంట పొలాల కాలువలను తీయిస్తున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ పరమేష్ తెలిపారు. అనంతరం మస్టర్లను తనిఖీ చేసి రోజూ పని కల్పించాలని మేటీలకు సర్పంచి సూచించారు. మేటీలు ఖాదర్ బాషా, తిప్పన్న, వీరేష్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచి సుధాకర్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

- ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి - చిప్పగిరి

పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. గురువారం చిప్పగిరి మండలంలోని నేమకల్లు, బెల్డోనా, నగరడోనా, రామదుర్గం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి ప్రభుత్వంతో పరిష్కరించుకునేలా పిడిఎఫ్ అభ్యర్థులు కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు అనేక యూనియన్ సంఘాలకు మద్దతుగా నిలబడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే శక్తి ఉన్న యువ నాయకులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. **పెద్దకడబూరులో** డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈ.నాగిరెడ్డి, బి.దాసు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రంగన్న, ప్రజాసంఘాల నాయకులు భాస్కర్ యాదవ్, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రామాంజినేయులు, అంజి పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని కనకవీడు, పేట, మిట్టాసోమాపురం, హాలహర్వి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జీ ఎల్లప్ప, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు నాగప్ప, జనసేన మండల నాయకులు నితీష్ పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని క్రాంతి నగర్, లేబర్ కాలనీ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాల్, నాయకులు కృష్ణమూర్తి, నాగేంద్ర మాట్లాడారు. పిడిఎఫ్ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. అలాగే రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిఐటియు నాయకులు లక్ష్మణ్, తిప్పన, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్‌లు ప్రచారం నిర్వహించారు. **కౌతాళం** మండలంలోని హాల్వి, కౌతాళం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈరన్న, వీరేష్, వలీ పాల్గొన్నారు.

చిప్పగిరి : నేమకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న రాధాకృష్ణ, నాయకులు

పెద్దకడబూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

నందవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆదోనిలో

కౌతాళంలో

రికార్డులను పరిశీలిస్తున్న లోకాయుక్త డీఎస్పీ తిరుపాల్ రెడ్డి

శ్మశాన వాటిక స్థలం పరిశీలన

ప్రజాశక్తి - నందవరం

నాగలదిన్నె గ్రామంలో వివాదాస్పదంగా మారిన శ్మశాన వాటిక స్థలాన్ని లోకాయుక్త డీఎస్పీ తిరుపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం గ్రామంలో పర్యటించి ఇరు వర్గాలను పిలిపించి, స్థల వివాదంపై పంచనామా నిర్వహించారు. నాగలదిన్నె గ్రామంలోని సర్వే నెంబర్ 94లో 3.20 ఎకరాలు, 97లో 0.95లో స్థలాన్ని ఎన్నో ఏళ్లుగా శ్మశాన వాటికకు ప్రభుత్వం కేటాయించింది. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ శెట్టి అనే వ్యక్తి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడంతో కొంతమంది లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా లోకాయుక్త డీఎస్పీ ఆధ్వర్యంలో ఇరు వర్గాల వద్ద ఉన్న రికార్డును పరిశీలించి, పంచనామా నిర్వహించారు. పంచనామాను లోకాయుక్త జడ్జికి అందిస్తామని, తీర్పు వచ్చే వరకు ఇరు వర్గాలు ఎలాంటి నిర్మాణాలూ చేపట్టకుండా సమన్వయం పాటించాలని ఆయన తెలిపారు. తహశీల్దార్ నిత్యానంద రాజు, ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఎస్ఐ మహేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఉన్నారు.

భక్తులకు మంచి సేవలు అందిస్తాం

స్వామి వారిని దర్శించుకుంటున్న ఇఒ

- ఇఒ రామాంజనేయులు

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవా స్థానానికి వచ్చే భక్తులకు మంచి సేవలు అందిస్తామని ఇఒ రామాంజనేయులు తెలిపారు. గురువారం దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో పేరుగాంచిన పుణ్యక్షేత్రం కావడంతో రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారన్నారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి, ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూస్తామని తెలిపారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో పాలక మండలి ఛైర్మన్, సభ్యులతో పాటు అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

లోకేష్‌కు పెరుగుతున్న ప్రజాదరణ

- టిడిపి నాయకులు వైకుంఠం జ్యోతి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వైకుంఠం జ్యోతి

ప్రజాశక్తి - చిప్పగిరి

యువగళం పాదయాత్ర ద్వారా టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్‌కు రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం శివప్రసాద్ భార్య, పారిశ్రామికవేత్త వైకుంఠం జ్యోతి తెలిపారు. గురువారం నంచర్ల గ్రామంలో టిడిపికి చెందిన కుటుంబం బుగ్గ సంఘాలలోని ఈశ్వరుని దేవాలయంలో నిర్వహించిన పెళ్లి వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలంతా టిడిపికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త కూడా ఈ ఎన్నికల్లో ఒక సైనికునిలాగా పని చేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణమయమైన రాఘవేంద్రుని మూల బృందావనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం రాఘవేంద్రస్వామి బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణకవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ పుష్పహారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకున్నారు.

ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

పదో తరగతి విద్యార్థులకు గురువారం నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమైనట్లు ఎంఇఒ కె.వినోద్ కుమార్ తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రీ ఫైనల్ పరీక్షలే గీటురాయి అని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని పరీక్షలను రాసి మంచి మార్కులను పొంది ఉత్తీర్ణులు కావాలని తెలిపారు.

పూలమాలతో అచ్చెన్నాయుడును సన్మానిస్తున్న నాయకులు

అచ్చెన్నను కలిసిన ఆదోని నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును కర్నూలులో కలిసి రాజకీయ పరిస్థితి విన్నవించామని ఆదోని టిడిపి నాయకులు గురువారం తెలిపారు. గురువారం కర్నూలులో అచ్చెన్నాయుడును పూలమాల, శాలువాతో సన్మానించామని నాయకులు గుడిసె కృష్ణమ్మ, సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2024 ఎన్నికల్లో ఆదోనిలో గెలుపే లక్ష్యంగా పనిచేసే వారికి టికెట్ ఇవ్వాలని కోరామన్నారు. నాయకులు సౌదీ రావుఫ్, దేవేంద్రప్ప మాట్లాడారు. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని, అభ్యర్థనను పరిశీలించాలని ఇప్పటికే చంద్రబాబుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నాయకులు రామస్వామి, గుడిసె శ్రీరాములు, రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, గోపాల్, మురళీ, మల్లికార్జున ఉన్నారు.

జూనియర్ కళాశాలలో చలివేంద్రం ఏర్పాటు

హోళగుంద : హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎస్‌వి ఆధ్వర్యంలో హజరత్ షేక్షావలీ సాహెబ్, హజరత్ షాషావలీ సాహెబ్‌లు చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఎంపిపి తనయుడు ఈసా, జడ్‌పి వైస్ ఛైర్మన్ బావ శేషప్ప, సర్పంచి తనయుడు పంపాపతి, ఎస్ఎస్‌వి షబ్బీర్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌వి స్వచ్ఛంద సభ్యులు ఎస్‌కె.గిరి మాట్లాడారు. ప్రతేడాది వేసవిలో ఆదోని, బళ్లారి, ఆలూరు మూడు ప్రధాన రహదారుల్లో ప్రయాణికులకు తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచి వెంకటేష్, ఎంపిటిసి శివన్న, మార్లమడికి రమేష్, కోఆప్షన్ సభ్యులు సాయిభేష్, మాజీ ఎంపిటిసి ఈరప్ప, కనకశ్రీ యూత్ సభ్యులు మరిమల్ల రమేష్, రవి స్వామి, తిప్పేష్ స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- ఉద్యోగుల నిరసన
- కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మున్సిపల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అస్లాం బాష, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, లవ కుమార్ మాట్లాడారు. 1న ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డిఎలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువు భత్యం చెల్లించాలని నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నామని తెలిపారు. ఏప్రిల్ 5 వరకు వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తామని చెప్పారు. 13న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన, 14న సమావేశాలు, 15, 17న కలెక్టరేట్ ముందు ధర్నా, 21 నుంచి వర్క్ టూ రూల్ పాటిస్తున్నట్లు తెలిపారు. 21న సెల్ డౌన్, 24న కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా, 27న కరోనా కారణంగా చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల సందర్శన, ఏప్రిల్ 1న విరమణ పొంది ఆర్థిక ప్రయోజనాలు అందక ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగుల కుటుంబాలు సందర్శన చేపడుతున్నట్లు చెప్పారు. 3న చలో స్పందన, 5న కార్యాచరణ నిమిత్తం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందన్నారు. ఈ నిరసనకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఎసిఒ సరస్వతి, ఉరుకుందమ్మ, చంద్రమోహన్, శ్రీనివాసులు, సూరిబాబు, రామయ్య, చరణ్, శివ ఉన్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎపి జెఎసి అమరావతి పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రెవెన్యూ జెఎసి నాయకులు రామచంద్ర, షేక్ అహ్మద్ ఖాసీం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. జ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన

యాదవులపై చులకన భావం వీడాలి

- యాదవ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

పదవుల కేటాయింపుల్లో యాదవుల పట్ల పాలకులు, రాజకీయ నాయకులు చులకనభావం విడనాడాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని యాదవ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.రమేష్ యాదవ్ తెలిపారు. గురువారం ఆదోనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 85 లక్షల మంది జనాభా ఉన్న యాదవులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల విజయవాడలో జరిగిన సమావేశంలో యాదవ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శిగా తనను ఎన్నుకున్నారని తెలిపారు. యాదవ సంఘం జాతీయ, ఉభయ తెలుగు రాష్ట్రాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ యాదవ్‌ను విజయవాడలో జరిగిన సమావేశంలో కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని, యాదవుల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని యాదవ సంఘం నాయకులు, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ జంగం కృష్ణమూర్తి, మాజీ మంత్రి పార్థసారథి, కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎమ్మెల్సీ వంశీలకు యాదవ హక్కుల సంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మేకల రాములు, అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు లాక వెంగళరావు నేతృత్వంలో వినతిపత్రం అందజేశారు. యాదవులకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని, కార్పొరేషన్ ఛైర్మన్లుగా నియమించాలని కోరారు. టిడిపి హయాంలో టిటిడి ఛైర్మన్‌గా యాదవులకు అవకాశం ఇచ్చారని, మరో మారు కేటాయించాలని తెలిపారు. యాదవ సంఘం జిల్లా నాయకులు హుస్సేనప్ప యాదవ్, రంగన్న యాదవ్, నాగరాజ్ యాదవ్ ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రజత రథోత్సవ తయారీకి వెండి విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో నూతనంగా తయారు చేయించే రజత రథోత్సవ తయారీకి భక్తుల నుంచి వెండి విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం చిక్క మంగళూరు, చిత్రదుర్గకు చెందిన బికె.ఉదయ్ కుమార్ సుమారు రూ.68 వేల విలువ గల కిలో వెండి, శివ కృష్ణ అనే భక్తుడు తన తల్లి జలజ రమేష్ పేరుతో రూ.50 వేల విరాళం అందజేసినట్లు తెలిపారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన వారు దర్శన అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న రజత రథోత్సవ తయారీకి విరాళం అందజేశారని చెప్పారు.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No. 152/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ....PLAINTIFF

- VERSUS-

1. E. Rama Krishna Reddy
2. L. Sri Vidya
3. E. Suluchanamma
4. A. Maheshwara Reddy
5. T.Narayana Reddy ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 5

1.E. Rama Krishna Reddy S/o. E. Chinnapu Reddy, age 55 years, Hindu, Business, R/o.D.No.87/613/1, Madhava Nagar,, Kurnool.
2. L. Sri Vidya W/o. E. Rama Krishna Reddy, age 51 years, School Assistant, Government Town Model School, Kurnool.
3.E.Suluchanamma W/o. A.Maheshwara Reddy, 52 years, Hindu, S.G.Teacher, M.P.U.P.School, Billalapuram Village, Nandyal Mandal & District.
4. K.Maheshwara Reddy S/o. A.Konda Reddy, age 51 years, Hindu, Assistant Engineer, O/o. The Executive Engineer, SRBC Division No.4, Nandyal.
5.T.Narayana Reddy S/o. T.Nagi Reddy. aged about 45 years, Hindu, Business, Prop: Sri Sai Charan 830 Enterprises, Balaji Complex, Nandikotkur Post & @softon Ingol az vongmob b Mandal, Nandyal District.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 10,15,150/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 5 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No. 150/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. K.Harshitha
2. Kummara Srinivasulu
3. K. Eswaramma
4.M. Chennaiah. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1.K.Harshitha D/o. K. Srinivasulu, age 27 years, Hindu, R/o.D.No.50-20-4312, 2nd Floor, Deva Nagar, Kurnool.
2. Kummara Srinivasulu S/o. K.C.Maddanna, aged about 54 years, Hindu, S.G. Teacher, M.P.U.P.School, Tadakanapalli Village, Kallur Mandal, Kurnool District. R/o.H.No.40/371-A, Vidya Nagar, Kurnool.
3. K. Eswaramma W/o.K.Srinivasulu, aged about 51 years, Hindu, Staff Nurse at Government Eye Hospital, Kurnool, R/o.H.No.40/371-A, Vidya Nagar, Kurnool.
4. M.Chennaiah S/o. M. Pullaiah, aged about 52 years, Hindu, L.F.L. Head Master, M.P.P.School, Pedda Tekur Village, Kallur Mandal, Kurnool District. R/o.H.No.82-134-2, Shareen Nagar, Kurnool.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 5,82,765/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No. 147/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. G. Sandeep Kumar
2. Galla Syam Kalyan Kumar
3. Kaki Mallikarjuna
4. Z.Vara Prasada Rao. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1.G. Sandeep Kumar S/o. G. Vijay Kumar, age 31 years, Business, R/o.D.No.26/169D, Hindu, Gnanapuram, Nandyal.
2.Galla Syam Kalyan Kumar S/o. G. Jashuva, age 49 years, Record Assistant, Z.P.H.School, Ahobilam.
3. Kaki Mallikarjuna S/o. 41 years, Hindu, School Assistant, Z.P.H.School, Dornipadu (P) & Mandal, Kumool District.
4. Z. Vara Prasada Rao S/o. Z. Purushotham, age 47 years, Hindu, S.G.Teacher, M.P.P.School, Sankirenipalle Village, Pagidala Mandal, Kurnool District.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,48,600/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No. 149/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool. Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS-

1. J. Siva Murthy
2. K. Maddilety
3. S. Abdul Khayyum
4. K. Muniswamy
5. M.Veeranna
6. K. Veera Sekhar Reddy. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 6

1.J.Siva Murthy S/o. J. Veeraiah, age 52 years, Hindu, S.G.Teacher, M.P.P.S.Main School, Vaddeman Village, Nandikotkur Mandal, Kurnool District.
2. K. Maddilety S/o. S.Naganna, age 58 years, Hindu, LFL, Head Master, Primary School, Kyatur Village, Undavalli Mandal, Jogulamba Gadwal District.
3.S. Abdul Khayyum S/o. Shaik Ahmed Hussian, 59 years, Muslim, S.G. Teacher, Urdu Boys School, Kallur Village & Mandal, Kurnool District.
4. K. Muniswamy S/o. Yaganti, age 34 years, Hindu, S.G.Teacher, Girls Primary School, Kyathur Village, Undavalli Mandal, Jogulamba Gawal District.
5. M.Veeranna S/o. M.Kanthanna, age 42 years, Hindu, S.G.Teacher, M.P.P.School, Mahanandi Village, Nandyal.
6. K. Veera Sekhar Reddy S/o. K.Vijaya Bhaskar Reddy, age 40 years, Hindu, S.G.Teacher, M.P.U.P.School, Allur Village, Nandikotkur Mandal, Kurnool District.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 7,01,087/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 6 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No. 148/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool. Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS -

1. G. Sandeep Kumar
2. G.S.Kalyan Kumar
3. Z. Vara Prasad Rao
4. K. Satya Prakasam. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1.G. Sandeep Kumar S/o. G. Vijay Kumar, age 31 years, Hindu, Business, R/o.H.No.26-169D, Gnanapuram, Nandyal Post & Mandal, Kurnool.
2.G.S.Kalyan Kumar S/o. G.Joshuva, age 48 years. Hindu, Record Assistant, Z.P.High School. Ahobilam Post. Allagadda Mandal, Kurnool District.
3.Z.Vara Prasad Rao S/o. Late Purushottam, age 47 years, Hindu, S.G.Teacher, M.P.P.School. Sankirenipalli Village, Pagidala Mandal, Kurnool District.
4.K.Satya Prakasam S/o. K. Prabhudas, age 52 years, Hindu, S.G.Teacher, M.P.P.School, Kasba Banaganapalli V& M, Kurnool District.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 2,27,400/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.

BEFORE THE DISTRICT CHIT REGISTRAR:: KURNOOL
DISPUTE No.151/2022

Between:
M/s. Agraseni Chits Pvt. Ltd., Kurnool.
Rep., by its Manager M.V.Raghava Reddy. ...PLAINTIFF

- VERSUS-

1. E.Naresh
2. K. Narasimhudu
3. K. Gopal
4. N.Pullanna. ...DEFENDANTS

NOTICE TO OPPONENTS 1 TO 4

1.E. Naresh S/o. E. Sunkanna, age 28 years, Hindu, Private Employee, R/o.H.No.19-74, Kondapeta, St.Arban Colony, Banagapalli Post and Mandal, Nandyal District.
2.K.Narasimhudu S/o.K.Naganna, aged about 40 years, Hindu, A.P.S.P.Police Constable No.1346, Company E, APSP Camp, Kurnool,H.No.S7/605, APSAP Camp, Kurnool.
3.K.Gopal S/o. K.Yellaiah, aged about 42 years, Hindu, S.G.Teacher, M.P.P.School, Kapulapalli Village, Banaganapalli Mandal, Nandyal District. H.No.19-72, Kondapeta, Banaganapalli.
4.N.Pullanna S/o. N.Narsanna, aged about 49 years, Hindu, Junior Assistant, O/o. Deputy Executive Engineer, MI Sub-Division, Adoni Post and Mandal, Kurnool District.

పై దావా నందు Disputant Company వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ. 3,62,775/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పై దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponents అయిన మీరు తేది 29-03-2023 ఉదయము 10-30 గం॥లకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 29-03-2023

By Order of the Deputy
Registrar of Chits/Arbitrator
Kurnool.